తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

30 వార్త వసంతాల ప్రస్థానం వార్షికోత్సవం 1996 2026

## శ్రీ చెంగాళమ్మ దేవస్థానంలో గురు పౌర్ణమి వేడుకలు

### - 108 కలిశాల ప్రతిష్ఠ



సూళ్లూరుపేట, జూలై 27, ప్రభాతవార్త

తెలుగు, తమిళ భక్తుల ఆరాధ్య దైవమైనశ్రీ చెంగా ళమాతా పరమేశ్వరి దేవస్థానంలో గురుపౌర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకొని 108 కలిశాలను సోమవారం అమ్మ సన్నిధిలో ప్రతిష్ఠించారు. ఉభయదాతలైన ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్, కోమలి దంపతుల సహకారంతో ఈ పూజలను సోమవారం నుంచి బుధవారం వరకు మూడు రోజులు పాటు కొనసాగిస్తారు.ఇందులో భాగంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కలిశ ప్రతిష్టను దేవస్థానం సహాయ కమిషనర్ బి. ప్రసన్న లక్ష్మి చేతుల మీదుగా నిర్వహించారు.

## మరదలు పోలీసులకు ఫిర్యాదు చేసిందని ఆత్మహత్య

రామచంద్రాపురం, జూలై 27, ప్రభాతవార్త

మద్యం మత్తులో ఇంటి పక్కన ఉన్న బంధువులను నానా దుర్భాషలాడి, దౌర్జన్యం చేశాడని బావపై మరదలు ఎస్ సునీత పోలీసులకు ఫిర్యాదు చేసిందని ఎస్ సుబ్రహ్మణ్యం (52)ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం రాయలచెరువు పేటలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు రాయలచెరువు పేట గ్రామానికి చెందిన ఎస్ సుబ్రహ్మణ్యం తాగుడుకు బానిసై తరచూ మద్యం సేవించి ఇంటి పక్కనే ఉన్న తమ్ముని భార్య ఎస్ సునీతను శనివారం నానా దుర్భాసులాడి, దౌర్జన్యానికి పాల్పడడంతో 100 ఫోన్ చేసింది. దీంతో ఆర్సి పురం పోలీసులు రాయల చెరువు పేట లోని సుబ్రహ్మణ్యం ఇంటి వద్దకు వచ్చి మద్యం సేవించి మహిళలపై దానికి పాల్పడద్దని కౌన్సిలింగ్ ఇచ్చి మందలించారు. సుబ్రహ్మణ్యం అంతటితో ఆగకుండా అదే రోజు సాయంత్రం మరల పోలీసులకు ఫిర్యాదు చేస్తావా....? నన్ను పోలీసులు ఏమి చేసుకోలేరని తనపై గొడవ చేస్తున్నాడని ఎస్ సునీత పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో సోమవారం సాయంత్రం కుటుంబ సభ్యులు అందరూ ముందు నేను పంచుతో ఉరి వేసుకుని చనిపోతానని ఇంట్లోకి వెళ్లి తలుపుకు గడిబెట్టుకొని పంచెను మెడకు చుట్టుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

### మృత్యువురూపంలో దూసుకొచ్చిన

## ఈచర్ వాహనం

### ముగ్గురు దుర్మరణం.. నలుగురుమందికి తీవ్రగాయాలు !!

### - డ్రైవర్ నిర్లక్ష్యం.. వేగమే ప్రాణాలు తీశాయా..?



శాంతిపురం, జూలై 27 ప్రభాతవార్త

ద్విచక్రవాహనంపై వస్తున్న ఇద్దరు.. నీళ్ల ట్యాంకరు వద్ద ఉన్న ఓ చిన్నారికి మృత్యువురూపంలో ఈచర్ వాహనం దూసుకొచ్చి వారి ప్రాణాలను హరించింది. ఈ ఘోర దుర్ఘటన శాంతిపురం మండలం కడపల్లి వద్ద చోటు చేసుకుంది. ఇదే సంఘటనలో మరో ఐదుమంది తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. కడపల్లి పంచాయతీ శివపురంకు చెందిన సుందరప్ప(60) అదే గ్రామంకు చెందిన మునివెంకటమ్మ (50)లు సోమవారం ద్విచక్రవాహనంలో కుప్పం వైపు నుంచి వస్తున్నారు. ఇదే సమయంలో వి.కోట వైపు నుంచి నేరుగా వచ్చిన ఈచర్ వాహనం (ఎపి 39విసి4141) వీరిని ఢీకొంది. అంతటిలో ఆగక కొంతదూరం వద్దనే ఉన్న నీళ్ల ట్యాంకర్‌ను సైతం ఈచర్ వాహనం ఢీకొట్టింది. అక్కడే ఉన్న సాత్విక్ (5) అనే చిన్నారి తీవ్రంగా గాయపడగా చిన్నారిని ఆస్పత్రికి తరలించగా మృతి చెందాడు. ఈ సంఘటనలోనే నందిని (14), లక్ష్మి (15), కంగవల్లి (20), అక్షయ (22)లు సైతం తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం కుప్పం పిఇఎస్‌కు తరలించారు. కాగా ఈ ప్రమాదంకు ఈచర్ వాహనం డ్రైవర్ నిర్లక్ష్యంతో పాటు వాహనాన్ని వేగంగా నడపడంతోనే ఈ దుర్ఘటన చోటు చేసుకుందని స్థానికులు పేర్కొన్నారు. కుప్పం డిఎస్పీ పార్థసారథి, రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, ఎస్సై నరేష్ సంఘటనా స్థలిని పరిశీలించారు. మృతదేహాలకు పంచనామా నిర్వహించిన అనంతరం కుటుంబీకులకు అప్పగించారు. శివపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబాలు పెట్టిన ఆర్తనాదాలు అందర్నీ కంటతడిపెట్టించాయి.

## కుప్పంలో అభివృద్ధి ఇక ఆగదు

### - సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి

రామకుప్పం, జూలై 27 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కుప్పంలో అభివృద్ధి ఇక ఆగదని సిఎం సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా సోమవారం నారా భువనేశ్వరి మండలంలోని కెంచనబళ్ల, నారాయణపురం తాండా, వీర్నమల, పిఎంకె తాండా, పంద్యాలమడుగు, రామకుప్పంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. నారాయణపురం తాండాలో దివంగత ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామాల్లో మహిళలు, ప్రజలనుద్దేశించి ఆమె ప్రస ంగించారు. నలభై ఏళ్లుగా సిఎం చంద్రబాబుపై నమ్మకంతో గెలిపిస్తూ నాలుగుసార్లు సిఎం చేసిన కుప్పం ప్రజల్ని తాము మరువమని స్పష్టం చేశారు. అందుకే ప్రతి మూడు నెలలకు ఓసారి తాను కుప్పం వచ్చి ఇక్కడి ప్రజలను కలసి వారి సాధక బాధలు తెలుసుకుని పరిష్కరించేలా కృషి చేస్తునా ్ననని పేర్కొన్నారు. కుప్పం ప్రాంతం శాంతికి, పర్యాటక ప్రాంతాలతో కూడుకుందని ఇక్కడ సిఎం చంద్రబాబు టూరిజం రంగాన్ని అభివృద్ధి చేసి టూరిజ ం చిత్రపటంలో నిలుపుతారన్నారు. ఎకో టూరిజంకు 7కోట్లు కేటాయించి 3.5కోట్ల మేర ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్ట ిందన్నారు. ఏనుగుల దాడుల నిరోధానికి ఇప్పటికే రెండు హెక్టార్లలో కంచె నిర్మించారన్నారు. త్వరలోనే పది హెక్టార్లలో జి ంకల పార్కు, మొసళ్ల పార్కు, ఓపెన్ థియేటర్ వంటివి ఏర్పాటుచేస్తారన్నారు. కుప్పంలో ఇప్పటికే 30 పరిశ్రమలు తెచ్చారని తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు వేలసంఖ్యలో లభిస్తాయన్నారు.

**3600కోట్లతో శ్రీశైలంనుంచి కృష్ణాజలాలు :**

కుప్పం ప్రాంతంలో సాగు, తాగునీరు అందించాలనే లక్ష్యంతో సిఎం చంద్రబాబు 3600కోట్లు ఖర్చు చేసి 732కి.మీ.లదూరంలో ఉన్న శ్రీశైలం నుంచి కుప్పానికి హంద్రీ-నీవా కాలువల ద్వారా కృష్ణాజలాలు తెచ్చారని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. దీంతో 6వేల ఎకరాలకు సాగునీరు, 4లక్షల మందికి తాగునీటి సౌకర్యం కలుగుతోందన్నారు. కుప్పం ప్రాంతంలో కృష్ణాజలాలతో ఇప్పటికే 110చెరువులు నిండాయని మిగతా 400చెరువులు సైతం నింపేలా చర్యలు చేపట్టారన్నారు. అనంతపురం జిల్లా, చిత్తూరు జిల్లాలకు సైతం నీరు అందించారన్నారు. ఈఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కూడా తగ్గాయన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు చేస్తున్న నారా భువనేశ్వరి



మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

**మహిళలు ఇంటికే పరిమితం కావొద్దు :**

మహిళలు ఇంటికే పరిమితం కారాదని తమ సొంత కాళ్లపై తాము నిలబడేలా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. మహిళలు తమలో దాగున్న శక్తిని బయటకు తీయాలన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో తగు శిక్షణలు పొందాలని సూచించారు. ప్రజలు కూడా గ్రామాల అభివృద్ధిపై చర్చించాలని పిలుపునిచ్చారు. రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధిపై ఆలోచించాలన్నారు. తాండా గ్రామాల్లో తెదేపా గెలవడం తాము మరువమని పేర్కొన్నారు. పందా ్యల మడుగులో స్కూల్ విషయంగా జిల్లా కలెక్టర్‌తో చర్చిస్తా మన్నారు. కార్యక్రమాల్లో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, సిఎం పిఎ శ్రీకాంత్, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, మండలపార్టీ అధ్యక్షుడు వెంకటరమణ, మాజీఅధ్యక్షులు ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డి, నేతలు పత్ర నారాయణ, కృష్ణానాయక్, మనోహర్, రఫీ, చంద్రారెడ్డిలు పాల్గొన్నారు.

### జీవ విజ్ఞాన ఆవిష్కరణలపై

## ఎస్వీయూలో జాతీయ సదస్సు

### 30 నుంచి రెండు రోజుల పాటు నిర్వహణ..

### బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ నర్సింగరావు, రెక్టార్ అప్పారావు

తిరుపతి విద్య జూలై 27 ప్రభాత వార్త



జీవ విజ్ఞాన రంగంలో నూతన ఆవిష్కరణలు, పరిశోధన ఫలితాలను సమాజానికి ఉపయోగ పడే సాంకేతికతలుగా తీర్చిదిద్దే లక్ష ్యంతో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యా లయంలో జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. ఎస్వీయూ జీవరసాయన శాస్త్ర విభాగం, రూసా ఫేజ్2 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెర్బల్ అండ్ సింథటిక్ డ్రగ్ డెవలప్‌మెంట్, హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి చెందిన ఆస్పైర్ బయోనెస్ట్ సహకారంతో ఈ సదస్సు జరగనుంది.జీవ విజ్ఞాన రంగంలో ఆవిష్కరణలు, వ్యవస్థాపకత పర్యావరణ వ్యవస్థ నిర్మాణం అనే అంశంపై ఈనెల 30 నుంచి రెండు రోజుల పాటు వర్సిటీలో సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను సోమవారం వీసీ నర్సింగరావు, రెక్టార్ అప్పారావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వీసీ, రెక్టార్ మాట్లాడుతూ జీవ విజ్ఞాన రంగంలో పరిశోధనలు, నూతన ఆలోచనలు, స్టార్టప్‌ల అభివృద్ధికి ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని తెలిపారు. పరిశ్రమలు, విశ్వవిద్యాలయాల మధ్య భాగస్వామ్యాలను పెంపొందించడంతో పాటు పరిశోధన ఫలితాలను ప్రజలకు ఉపయోగపడే ఉత్పత్తులు, సాంకేతిక పరిజ్ఞానంగా మార్చే అంశాలపై నిపుణులు చర్చలు జరుపుతారని పేర్కొన్నారు.సదస్సులో పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొని జీవ విజ్ఞాన రంగంలోని తాజా పరిణామాలు, అవకాశాలపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.కార్యక్రమంలో జీవరసాయన శాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఓవీఎస్ రెడ్డి, జాతీయ సదస్సు కన్వీనర్ ఆచార్య ఎం. బాలాజీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## తీగలాగితే డొంక కదిలింది..

### అనుమతులు లేకుండా చేపల దోపిడీపై ఎట్టకేలకు అడ్డుకట్ట.





చిట్వేలి, జూలై 27, ప్రభాతవార్త:

ఉమ్మడి కడప జిల్లాలో అతిపెద్ద చెరువుగా పేరుగాంచిన చిట్వేలి మండల పరిధిలోని చెర్లోపల్లి సమీపాన ఉన్న యల్లమ రాజు చెరువుపై పెత్తనం చెలాయిస్తూ గత రెండు సంవత్సరాలుగా చేపలను దోపిడీ చేస్తున్న అధికార పార్టీ నాయకులపై పాత్రికేయుల చొరవతో ఎట్టకేలకు అడ్డు కట్టబడింది.చెర్లోపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు తమకు అధికారికంగా ఎలాంటి అనుమతులు లేకపోయినా యాడాది పొడవునా సమీప గ్రామాల యానాదుల కుటుంబీకులను చెరువులోనికి రానివ్వకుండా బెదిరించడం, వలలను తుంచి వేయడం సరా మామూలుగా సాగుతూ వచ్చింది. అనుమతులు ఉన్నాయా అనుకోనంలో ఇరిగేషన్ శాఖ డీఈ వినోద్ కుమార్ ను వివరణ కోరగా చేపలను పట్టేందుకు అధికారికంగా ఎలాంటి వేలంపాట జరగలేదని, ఎవరికి కేటాయింపు లేదని అనడంతో అదే విషయాన్ని సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేయడంతో వివాదం తలెత్తింది. సంబంధిత చెరువుపై పెత్తనం చలాయిస్తున్న ఓ వ్యక్తి అడిగిన వారిపై అబండాలను వేయడం, విరుచుకు పడడం గమనార్హం. చేపలను పట్టేందుకు మీ దగ్గర ఏవైనా అనుమతులు ఉన్నాయా..? అని పాత్రికేయులు ప్రశ్నించగా ఎలాంటి అనుమతులను బహిర్గతం చేయలేదు.దీనితో పాత్రికేయులంతా సోమవారం స్థానిక రెవెన్యూ అధికారి నరసింహారావును చెరువుల వేలంపాటకు సంబంధించి ఏవైనా వివరాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. అలాంటివి ఏమీ లేవని సమాధానం ఇవ్వడంతో "తీగ లాగితే డొంక కదిలింది" అన్న సామెతగా ఎలాంటి అనుమతులు లేకపోగా లక్షలు విలువ చేసే చేపలను యిష్టారీతిలో పట్టుకుని విక్రయిస్తున్న వారు వెనక్కి తగ్గారు. కాగా ఇదే విషయంపై సి.ఎం రాచపల్లి గ్రామానికి చెందిన యానాదుల కుటుంబీకులు, ఇతరులు తమ జీవనాధారం కోసం యల్లమ రాజు చెరువులో చేపలు పట్టుకునేందుకు అనుమతి ఇవ్వాలని పెత్తందారుల దౌర్జన్యం నుంచి రక్షణ కల్పించాలని ఎమ్మార్వో నరసింహారావుకు వినతిపత్రం అందించారు. దీనిపై ఎమ్మార్వో స్పందిస్తూ చెరువులో చేపల కేటాయింపు ఎవరికి జరగలేదని మండల ప్రజలందరూ గుర్తించాలన్నారు. ఎవరైనా దౌర్జన్యానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీనిపై స్థానిక వైసిపి నాయకులు గిరిబాబు రాజు, నరసింహ రాజు జనసేన నాయకులు ఆనాల సునీల్ కుమార్, మాదినేని కనకరాజా, పగడాల శివ తదితరులు స్పందిస్తూ కేటాయింపు ఎవరికి జరిగింది, చెల్లింపు మరియు పరిమిత కాలం వివరాలు ఏదైనా ఉంటే బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. తదుపరి వారు మాట్లాడుతూ ఉచితంగా కేటాయించడం ద్వారా మండల పరిధిలో వందలాది బెస్త, యానాదుల కుటుంబీకులు లబ్ధి పొందే అవకాశం ఉందని అధికారులు, ప్రజా ప్రతినిధులు గుర్తించాలని అన్నారు. కొందరి దౌర్జన్యంతో పార్టీకి చెడ్డ పేరు తలెత్తే అవకాశం ఉందని గుర్తించాలన్నారు.

## ద్రౌపదీ సమేత ధర్మరాజుల ధ్వజావరోహణం



శ్రీకాళహస్తి, జూలై 28 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ధ్వజావరోహణ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. సుమారు 1551 మంది చీరల్ని అందించారు. వాటిని ధ్వజస్థంభంపై ఆవిష్కరించారు.వాటిని సోమవారం ధ్వజావరోహణం జరిపారు. భక్తులు సమర్పించిన చీరల్ని తీసుకోవచ్చు. ఆలయం వద్ద 101 మంది కౌరవుల పేరుతో పిండ ప్రధానం చేశారు. అగ్నిగుండంలో పాలుపోశారు.శాంతి పూజలు జరిపారు. అనంతరం మేళ తాళాలు మంగళవాయిద్యాలు,స్థానిక సంప్రదాయం మేరకు పూజల్ని పురుషోత్తం పూజారి జరిపారు. తరువాత ధ్వజావరోహణ జరిపారు.ఈ కార్యక్రమాల్ని ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఉత్సవాల ఇన్‌చార్జి లక్ష్మయ్య,ఎఇఓ హేమామాలిని,దుర్గా ప్రసాద్,సుబ్రమణ్యం, ఎంఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి,ఆలయ పూజారి పురుషోత్తంలు సంప్రదాయబద్ధంగా కార్యక్రమాల్ని జరిపించారు.

## కోవిడ్-19 కట్టడికి విస్తృతంగా అవగాహన

### - బాధ్యతాయుతంగా ఫిర్యాదుల పరిష్కారం - కలెక్టర్ సుమిత్‌కుమార్



చిత్తూరు, జులై 27 ప్రభాతవార్త:

జిల్లాలో కోవిడ్-19ను కట్టడి చేయడానికి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ముగిసిన అనంతరం కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కోవిడ్-19పై ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా వ్యాధిని కట్టడి చేయవచ్చునన్నారు. జ్వరం, దగ్గు, గొంతునొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు వున్న వారిని సత్వరం సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్ళి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని, ప్రతి ఫిర్యాదుదారుడితో మాట్లాడి సమస్యను పూర్తిగా అర్థం చేసుకుని సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వివిధ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, విద్య, వైద్య, ఆరోగ్యో తదితర శాఖలకు సంబంధించిన అంశాలపై పరస్పర సమాచార మార్పిడి, సమీక్షలు నిరంతరం నిర్వహించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటించి ప్రభుత్వ అభివృద్ధి పనులను పరిశీలించాలని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్, చిత్తూరు అర్డీఓ శ్రీనివాసులునాయుడు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ పుల్లారెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.




## ఐఏఎస్‌లకు... ఇక్కడ సచివాలయ సిబ్బందే సీసీలు..!

### కొత్తగా తిరుపతి జిల్లా ఏర్పడినప్పటి నుంచి కొనసాగుతున్న తంతు.. ప్రోటోకాల్ దెబ్బతింటున్న వైనం

తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త :

తిరుపతి పుణ్యక్షేత్రంలో కొత్తగా ఏర్పడి చిత్తూరు జిల్లా నుండి విడిపోయి కొత్త జిల్లాగా తిరుపతి జిల్లా ఏర్పడిన నాటి నుండి నేటి వరకు తిరుపతి జిల్లా శరవేగంతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. మొదటగా తిరుపతి జిల్లా కలెక్టర్గా వెంకటరమణారెడ్డి జిల్లా అభివృద్ధికి చేసిన కృషి అభినందనీయం. అదే తరహాలో రెట్టింపు స్థాయిలో డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తిరుపతి జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తిరుపతి జిల్లా అభివృద్ధి రాకెట్ వేగంతో ముందుకు వెళుతోంది. ఏపీలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో ఎన్నో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ వాటిని తట్టుకొని తిరుపతి జిల్లా కలెక్టర్గా డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ అందరివాడిగా ఇటు జిల్లా , డివిజన్, మండల, గ్రామస్థాయి అధికారులు, అటు రాజకీయాలకు అతీతంగా జిల్లా అధికార , అనధికారులు, సిబ్బందిని ఒకే త్రాటిపైకి తీసుకొని వచ్చి ఎప్పటికప్పుడు జిల్లా అభివృద్ధి కోసం తనక అప్పగించిన బాధ్యతలను తూ.చా తప్పకుండా నిర్వహిస్తూ ఎక్కడ ఎటువంటి పొరబాటలు జరగకుండా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆయా విభాగాల్లో ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ జిల్లా అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు. . అదే స్థాయిలో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర కు తోడుగా జాయింట్ కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్లు,



డిఆర్ఓ పలువురు కీలక ఐఏఎస్ అధికారులు పనిచేస్తూ అండగా నిలుస్తున్నారు. అయితే ఇలాంటి గౌరవప్రద ఐఏఎస్ అధికారులకు సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు సీసీలుగా పనిచేస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ప్రధానంగా ఈ సచివాలయ సిబ్బందికి వీఆర్వోలకి సరైన అవగాహన లేక ప్రోటోకాల్ తెలియక వీరే ఐఏఎస్ లుగా వ్యవహరిస్తూ ఐఏఎస్ అధికారులకే చుక్కలు చూపిస్తున్నారటలో ఎటువంటి సందేహం లేదు. వీరి వల్ల కలెక్టరేట్లో ఆయా కీలక విభాగాల్లో ప్రోటోకాల్ పూర్తిగా దెబ్బ తింటుందని ఐఏఎస్ అధికారులను కలిసేందుకు వస్తున్న పలువురు సీనియర్ అధికారులు, బాధితులు నుండి పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా కలెక్టర్ , జెసి, డిఆర్ఓ, ఇతర విభాగాల్లో ఐఏఎస్ అధికారులకే ఈ 15 మంది సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు చుక్కలు చూపిస్తూ సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు టైంపాస్ చేస్తున్నారని సీనియర్ అధికారులు, పలువురు బాధితులు నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. తిరుపతి జిల్లా కొత్త జిల్లాగా ఏర్పడిన నాటి నుండి తిరుపతి జిల్లాలో ఈ తంతు యధావిధిగా కొనసాగుతున్నా గతంలో పనిచేసిన ఐఏఎస్ అధికారులు వీరిపై ప్రత్యేక దృష్టి పెట్టి పట్టించుకోని దయనీయ పరిస్థితి. ఇలాంటి పరిస్థితికి ప్రస్తుత డైనమిక్ తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ వెంటనే చొరవ తీసుకొని కీలక ఐఏఎస్ అధికారులు పనిచేస్తున్న ఆయా విభాగాల్లో ఈ సచివాలయ సిబ్బందికి, వీఆర్వోలకు చెక్ పెట్టి ఐఏఎస్ లకు సీనియర్ అధికారులను సీసీలుగా ఏర్పాటు చేయాలని సీనియర్ అధికారులు, బాధితులు నుండి విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ వెంటనే స్పందించి సచివాలయ సిబ్బంది, వీఆర్వోల స్థానంలో సీనియర్ అధికారులను ఐఏఎస్ లకు సీసీలుగా నియమిస్తే వారు ప్రోటోకాల్ దెబ్బతినకుండా ఐఏఎస్ లను మరింత గౌరవప్రదంగా చూస్తారని , ప్రోటోకాల్ దెబ్బతినకుండా ఉంటుందని సీనియర్ అధికారులు జిల్లా అభివృద్ధికి మరింత చేదోడు వాదోడుగా ఉంటారని మనమందరం ఆశిద్దాం.

28 CTR 2:28 CTR 2.qxd 7/27/2026 11:05 PM Page 1



## ప్రజల గడపకు సంక్షేమం అదే ముఖ్యమంత్రి ధ్యేయం ::ముక్కా రూపనంద రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, జులై 27 ప్రభాతవార్త



ప్రజలకు ప్రతిగడపకు సంక్షేమ పథకాలు అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ధ్యేయంగా పనిచేస్తున్నారని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. సోమవారం రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయతీ తుంగ వాండ్ల పల్లెలో గడపగడపకు సంక్షేమం అనే పథకాన్ని ప్రజల్లో కరపత్రాలతో సంబంధిత పార్టీ శ్రేణులతో ముక్కా రూపానంద రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టి రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి ఇంటింటి ప్రచార కార్యక్రమాలలో భాగంగా ఆయన పాల్గొంటూ ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు చేపట్టినా అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి రెండేళ్ల నమ్మకం సంక్షేమం అభివృద్ధి కరపత్రాలను పంపిణీ చేస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతరాజుపేటకు చెందిన టిడిపి యువ నాయకులు అకేపాటి సుకుమార్ రెడ్డి, మాజీ టిడిపి అధ్యక్షులు పందేటి వెంకటరామరాజు, శేఖర్ రాజు తో పాటు కూటమికి చెందిన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడు నంద బాల ఆకస్మిక మృతి

రైల్వేకోడూరు రూరల్, జులై 27 ప్రభాతవార్త



రైల్వే కోడూరు పట్టణానికి చెందిన వైసిపి నాయకుడు నంద బాల ఆకస్మికంగా మృతి చెందారు గత ఐదు రోజుల క్రితం ఇంటి ఆవరణంలో పడటంతో హుటాహుటిన తిరుపతిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతున్న తరుణంలో సోమవారం సాయంత్రం ఆయన పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు వైసిపి వర్గాలు తెలిపాయి. అయితే మృతుని వార్త తెలుసుకున్న వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజ రెడ్డి, ఉప సర్పంచ్ తోట శివ సాయిలు ప్రగాఢ సంతాపాన్ని తెలిపి, మృతిని బంధువులను ఫోన్ ద్వారా పరామర్శించారు. ఆకస్మికంగా మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. ఆయన పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు పేర్కొన్నారు.

## మనబడి మన భవిష్యత్తుపై సమీక్ష:: ఏపీవో సుధాకర్ నాయుడు

రైల్వేకోడూరు రూరల్, జులై 27 ప్రభాతవార్త



రైల్వే కోడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏపీవో సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో మనబడి మన భవిష్యత్తు అనే ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 5 మండలాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అత్యంత ఉన్నతమైన విద్యాబోధన మెరుగైన ఫలితాలు ఎంతో ఉన్నాయని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నాయని వారు అన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు చక్కటి విద్య బోధనాలతో మంచి ఫలితాలకు నిలయంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుందర్ బాబు, నాగ తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లపై కేసు నమోదు

పెనగలూరు, జులై 27 ప్రభాతవార్త :




రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం గోవిందపల్లి గ్రామ పరిసర ప్రాంతాలలోని మామిడి తోటలో పేకాట ఆడుతున్న పలువురిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం మధ్యాహ్నం సమయంలో వెంకట నారాయణ పల్లికి చెందిన నాగేశ్వర రావు అనే వ్యక్తి పేకాట జూదం ఆడిస్తున్నట్లు సమాచారం వచ్చినట్లు చెప్పారు. వెంటనే సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. సిఐ ఆదేశాల మేరకు క్రైమ్ పార్టీ పోలీసులు, పెనగలూరు పోలీసు సిబ్బంది వెళ్లి పేకాట స్థావరంపై దాడి చేయగా కొంతమంది పోలీసులను గమనించి పారిపోయినట్లు తెలిపారు. 5 మంది జూదరలను పట్టుకున్నట్లు చెప్పారు. వారి నుంచి రూ. 24,450 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 5 మోటార్ సైకిళ్లు, రెండు పేకాట ముక్కల సెట్లు, 6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. జూదారులపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## రాస్ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులు

రేణిగుంట జులై 27 ప్రభాతవార్త



రేణిగుంట మండలం వెదళ్ల చెరువు గ్రామం నందు రాస్ చైల్డ్ ఫండ్ సంస్థ ఆధ్వర్యంలో జన శిక్షణ సంస్థాన్ సాకారంతో మహిళల కోసం సోమవారం ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ మోహన్, బాలాజీ బాలవికాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, సుధాకర్, కోఆర్డినేటర్ భారతి, టైలరింగ్ శిక్షకులు సుమతి పాల్గొన్నారు. రాస్ సంస్థ మహిళల సాధికారత, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి మెరుగుదల కోసం వివిధ శిక్షణా కార్యక్రమాలను రాస్ చేపడుతున్నదని ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ రెడ్డి తెలిపారు. మహిళలు స్వయంగా ఎవరిపై ఆధారపడకుండా జీవింపజేయాలనేదే రాస్ ప్రధాన ఉద్దేశం అన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే నేరుగా జైలుకే

రేణిగుంట జులై 27 ప్రభాతవార్త



మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర హెచ్చరించారు. తప్ప తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు హాజర పరచాలని ఎస్పీ సుబ్బరాయుడు, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు ఆదేశించారని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిని ఎవరు సిఫార్సులు చేసిన ఉపేక్షి ఒపమన్నారు. తాజాగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న తిమ్మనాయుడుపాలెం కు చెందిన లోకేష్ 27 పై కేసు నమోదు చేసి న్యాయస్థానానికి తరలించామన్నారు. న్యాయమూర్తి కేసు పూర్వపరాలు పరిశీలించి మద్యం సేవించినట్లు ముద్దాయి అంగీకరించడం వల్ల అతనికి సెక్షన్ 185 (ఏ) కింద దోషిగా నిర్ధారించి 21 రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు సీఐ జయచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు..

## కేవీబీపురం పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

కేవీబీపురం, జులై 27 ప్రభాతవార్త:



మండల కేంద్రమైన కేవీబీ పురం పోలీస్‌స్టేషన్‌ను సోమవారం పుత్తూరు డీఎస్పీ రవికుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలో క్రైమ్ రేట్ పరిశీలన ప్రజల్లో చట్టాలపై అవగాహన శాంతిభద్రతలపై పర్యవేక్షణ గంజాయి, తదితర వాటినియువత వాడకుండా చూడడం శాంతి భద్రతలపైన పలు సూచనలను కల్పించాలని తెలిపారు. ప్రజల సమస్యపై పోలీస్‌స్టేషన్‌కు వస్తే న్యాయం అందేలా బాధ్యతలు నిర్వహించాలని పోలీస్‌స్టేషన్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అనంతరం ఎఫ్ఐఆర్ నమోదులను డీఎస్పీ పరిశీలిస్తూ కేవీబీపురం ఎస్ఐ ఓబయ్యకు పలు సూచనలు ఇచ్చారు. మండలంలో ప్రజలు ఎలాంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు ముందస్తుగా ఎస్ఐకి తెలియజేసి అనుమతి తీసుకోవాలని తెలియజేశారు. రాత్రివేళలో మండలంలో పోలీసు సిబ్బంది పెట్రోలింగ్ తప్పనిసరిగా నిర్వహిస్తూ అలాగే అనుమానాస్పదం 70 నమోదులను అనుమానాస్పద లాంటి వ్యక్తులు ఎవరైనా కనపడితే విచారించి వారి వివరాలను తెలుసుకోవాలని, బహిరంగంగా ఎవరైనా మద్యం సేవించినా వారిపై చర్యలు తీసుకోవాలనితెలిపారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ప్రతి ఒక్క రికార్డును డీఎస్పీ తనిఖీ చేశారు. తనిఖీల్లో కేవీబీ పురం ఎస్ఐ ఓబయ్య, విశ్వనాథం, హెడ్‌కానిస్టేబుల్ రాధాకృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ ప్రభుత్వం రెండేళ్ళ నమ్మకం,

విజయపురం, జూలై 27 ప్రభాతవార్త:



ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని ఇళ్ళత్తూరు ఎస్టీ కాలనీలో ఎంపీపీ లక్ష్మిపతిరాజు, పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిభాస్కర్‌రాజు, టీడీపీ మండల అధ్యక్షుడు రమేష్‌రాజు, కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వరదరాజులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి.. సంక్షేమం

శాంతిపురం, జూలై 27 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం ద్వారానే రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత ,మంత్రి నారా లోకేష్ మంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ గా మారుతోందని ఆయన పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంకటెపల్లి గ్రామంలో కూటం ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. మొదట స్థానికంగా పార్టీ జెండాను ఎగరవేసి కార్యక్రమాల్ని ప్రారంభించారు. అలాగే కర్ల గట్ట పంచాయతీలో కార్యక్రమాన్ని యూనిట్ ఇంచార్జ్ గిరిధర్ ,చంద్ర, రుద్రప్ప,రాళ్ల బూడుగూరు లో పంచాయతీలో యూనిట్ ఇన్చార్జి మణి, రెస్కో డైరెక్టర్ బసవరాజు, జ యరాజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించడంతో కార్యకర్తల్లో నేతల్లో ఉత్సాహం రెట్టింపు కావడం కనిపించింది. మండలం పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆయా పంచాయతీ నేతలు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు ఉదయ్ కుమార్, కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథ నాయుడు, ఎల్ జయరామిరెడ్డి ,రాజేంద్ర, మంజునాథ్, శివ, రమేష్, శివశంకర్, కేదారనాథ్, బాలు తోపాటు పలువురు పాల్గొన్నారు.

## యూనిట్ ఇంచార్జ్ ఇంటికి వచ్చిన నారా భువనేశ్వరి

రామకుప్పం, జూలై 27 ప్రభాతవార్త



మండలంలోని కెంచన బల్ల గ్రామంలోని యూనిట్ ఇంచార్జ్ చంద్రశేఖర్ రెడ్డి ఇటీవల నూతన స్వగృహం నిర్మించుకున్నాడు. సోమవారం సీఎం సతీమణి కుప్పం పర్యటనకు విచ్చేసిన ఆమె వారి ఆహ్వానం మేరకు వారి కుటుంబాన్ని ఆశీర్వదించి వారి యొక్క యో గక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, ప్రజా ప్రతినిధులు నారా భువనేశ్వరి కి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికి ఇంటిలోకి ఆహ్వానించారు. వారి ఇంట్లో స్వల్ప అల్పాహారం తీసుకొని ఆశీర్వదించి నారాయణపురం తండకు తరలి వెళ్లారు.యూనిట్ ఇంచార్జ్ చంద్రారెడ్డి, లక్ష్మమ్మ, అరుణ్ ఈశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఆడికృతిక కావళ్ళు

రామకుప్పం, జూలై 27 ప్రభాతవార్త



మండలంలో ఆషాడ మాసంలో ఆడికృతిక కావళ్ళు గ్రామాల్లో ఘనంగా చేపట్టారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి నెమలి కావళ్లు, తేరుకావళ్లు , సాధారణ కావళ్ళు మోసి శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి చేరుకొని మొక్కలు చేర్చుకున్నారు. ఈ యొక్క కావుళ్లకు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఆలయానికి చేరుకుని తమ భక్తి భావాన్ని చాటారు.

## గణనాధునికి ఘనంగా 'వీణ నాదార్చన'

కాణిపాకం, జూలై 27 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో కళానివేదనలో భాగంగా సోమవారం "వీణ నాదార్చన" సాంస్కృతిక కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి కళానివేదన కార్యక్రమంను నిర్వహిస్తుంటారు. అమేరకు సోమవారం దేవస్థానం ప్రధాన ఆలయంలోని కళ్యాణ వేదికవద్ద విజయవాడకు చెందిన సంకీర్తన సేవా కేంద్రంకు చెందిన 150 మంది వీణ కళాకారులచే ఈ'వీణ నాదార్చన' కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్‌లు ప్రారంభించారు. ఈమేరకు కాళాకారులు నిర్వహించిన వీణా నాధం కార్యక్రమం ఆహుతులను రంజింపజేసింది. కళాకారుల బృందానికి ఛైర్మన్, ఈఓలు స్వామివారి తీర్థ,ప్రసాదాలను అందజేశారు. ఈకార్యమ్రంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ వాసు, కళా బృంద సభ్యుల ఉమాదేవి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ది సాధ్యం..ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి.

-ఎమ్మెల్యేచే ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రారంభం.

పెద్దపంజాణి, జూలై 27 ప్రభాతవార్త:



కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రఅభివృద్ది సాధ్యమౌతుందని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి ప్రారంభించి పాల్గొన్నారు. మండలంలోని శంకర్రాయలపేట, శివాడి, నిడిగుంట ,ముదరంపల్లి, అమ్మరాజు పల్లి, బొమ్మరాజుపల్లి పంచాయతీల గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ రెండేళ్ల కూటమి ప్రభుత్వపాలనలో అమలుచేసిన సంక్షేమఅభివృద్ది కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ..రాయలసీమ అభివృద్దికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.లక్షకోట్ల రూపాయలతో అభివృద్ది ప్యాకేసీతో రోడ్లు, పరిశ్ర మలు,మార్కెటింగ్ సౌకర్యాలు,యువతకు ఉద్యోగఉపాధి అవకాశాలతో రాయలసీమ తలరాత మారబోతుందని తెలిపారు. ఎమ్మెల్యే చేతులుమీదుగా శంకర్రాయలపేటలో 3.50 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు పైపులైన్,గుట్టూరులో 19లక్షలతో ఏర్పాటుచేసిన మౌలికసదుపాయాలు శివాడి గ్రామంలో 15.50లక్షలతో నిర్మించిన సిసిరోడ్డు,3లక్షలతో ఏర్పాటుచేసిన బోర్‌వేల్‌ను,నిడిగుంట గ్రామంలో 11.40లక్షలతో అభివృద్దిచేసిన పనులకు శిలాఫలకాలను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ చైర్మన్ రాజన్న,మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి,పలమ నేరుమార్కెట్ కమిటీ డైరెక్టర్లు శాంతమ్మశంకరప్ప,రుద్రమూర్తి నాయుడు,పిఎసిఎస్ చైర్మన్ శ్రీరాములు, గంగప్ప, నాయకులు ఆనంద్,చలపతి,మురహరిరెడ్డి,సుధాకర్ రెడ్డి,రోజారెడ్డి,కూటమినాయకుల దిలీప్‌కుమార్,శివ ప్రజాప్రతినిధులు,పార్టీకార్యకర్తలు,అభిమానులు,గ్రామస్థులు,మహిళలు,యువతఅధికసంఖ్యలోపాల్గొన్నారు .

## మాజీ సర్పంచ్ సహా పలువురు టిడిపిలో చేరిక.

పెద్దపంజాణి జూలై 27 ప్రభాతవార్త:



మండలంలోని బొమ్మరాజుపల్లి పంచాయతీకి చెందిన వైకాపా నాయకులు మాజీసర్పంచ్ ఎన్. నాగిరెడ్డి,వారికుటుంబీకులు వారితోపాటు వారి అనుచరులు రోహిణికుమార్ రెడ్డి, పద్మా వతమ్మ, పావని,ఎన్. మునిరాజ్,గురుమూర్తి వైకాపానువీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానిం చారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను గుర్తించి టిడిపిలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు.

## టిడిపి నూతన కార్యాలయం ప్రారంభం

పుల్లంపేట, జులై 27 ప్రభాతవార్త



మండల కేంద్రమైన పుల్లంపేటలోని బైపాస్ రోడ్డు దగ్గర సోమవారం తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని, కడప అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్, రైల్వే కోడూరు నియోజవర్గ తెలుగు దేశం పార్టీ బాధ్యుడు ముక్కా రూపానంద రెడ్డి, టిడిపి పార్టీ మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మిలు ప్రారంభించారు, ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మండలంలో టిడిపి పార్టీకి కార్యాలయం లేక కార్యకర్తలు సమావేశం కు ఏర్పాటు చేసుకున్నందుకు కొన్ని ఇబ్బందులు ఉండవని ప్రస్తుతం ఆ సమస్య తీరిందని, నూతనంగా ఏర్పాటు చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే కి కనెక్టివిటీ రోడ్డును వత్తలూరు వెళ్లే దారిలో కల్పించాలని, బ్రిటిష్ కాలంలో ఏర్పాటుచేసిన సబ్ రిజిస్టర్ కార్యాలయం అద్దె భవనంలో ఉందని, వెంటనే ఆ కార్యాలయానికి నిధులు కేటాయించాలని, పుల్లంపేట వై జంక్షన్ నుండి పుల్లంగేరు బ్రిడ్జి వరకు సీసీ రోడ్డును, డ్రైనేజీ తో సహా ఏర్పాటు చేయాలని కోరారు. రూపానంద రెడ్డి మాట్లాడుతూ ఈ మండలానికి ప్రత్యేక నిధులను కేటాయించి నియోజకవర్గంలోనే ఉత్తమ మండలం గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు, ముఖ్యంగా రైతులు, చేనేత కార్మికుల కోసం చేనేత క్లస్టర్ ను ఏర్పాటు చేసి పద్మశాలి కులస్తులందరినీ ఆదుకుంటామన్నారు వ్యవసాయ సాగునీరు కోసం పుల్లంగేరు నుండి వివిధ మార్గాల ద్వారా పంట కాలువలకు నీళ్లు అందించి రైతులను ఆదుకుంటామన్నారు, ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రయ్య నాయుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిన్నం శివయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బొగ్గడి రామచంద్రారెడ్డి, ఆరే సుధాకర్ నాయుడు పోలూరు కృష్ణమ నాయుడు, కేశినేని నారాయణ నాయుడు, సింగం ఆదినారాయణ రెడ్డి, కావేటి వెంకటసుబ్బయ్య యాదవ్ పసుపులేటి సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## రెండేళ్ల ప్రభుత్వపాలన ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే

– అభివృద్ధి కోసం కూటమికి మద్దతుగా నిలవండి – ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్



**చిత్తూరురూరల్, జూలై 27 ప్రభాతవార్త:** గతంలో ఎన్నడూ జరగనివిధంగా అభివృద్ధి పనులు చేపడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామని, అభివృద్ధి సంక్షేమం కావాలంటే ప్రజలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వంకు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ పిలుపునిచ్చారు. సోమవారం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తూ రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా చిత్తూరు నియోజకవర్గంలో రెండేళ్ల ప్రభుత్వ పాలన ఇంటింటికి ప్రచారం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను అమలు చేసినట్లు గుర్తు చేసారు. ఆర్థిక ఇబ్బందులు వున్నా సంక్షేమపథకాలను అమలు చేసి ప్రజలకు అండగా నిలిచామన్నారు. నియోజకవర్గ పరిధిలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రధానంగా ప్రధాన రహదారుల విస్తరణ జోరుగా జరుగుతున్నాయన్నారు. అడవిపల్లి రిజర్వాయర్ పైప్‌లైన్ పనులు దాదాపుగా పూర్తికావచ్చాయని, స్టోరేజ్ పనులను పూర్తి చేసి చిత్తూరు తాగునీటికి శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. బాధ్యతగా ఇంటింటి ప్రచారం: ఎమ్మెల్యే గురజాలరానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు రెండేళ్ల ప్రభుత్వపాలన ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని బాధ్యతగా చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారాలోకేష్ ఆదేశాల మేరకు ప్రతి క్లస్టర్ పరిధిలో కూటమి పార్టీల నాయకులను కలుపుకొని రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమాలను ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. రోజువారి కార్యక్రమాల్లో ఏదో ఒక క్లస్టర్లో ఆకస్మాత్తుగా తాను కార్యక్రమాల్లో పాల్గొంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, నియోజకవర్గ తెదేపా పరిశీలకులు కుమారి, కూటమినాయకులు సురేంద్రకుమార్, అముద, సికె లావణ్య, కవిత, రాజేష్‌రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ చైర్మెన్ త్యాగరాజన్, సభ్యులు గోపాలక్రిష్ణ, ఇన్‌ఛార్జీ నళిని తిరుకుమరన్, స్థానిక ఆలయ చైర్మెన్ బాలాజజీ, నగర అధ్యక్షుడు నరేష్, క్లస్టర్, బూత్, డివిజన్ ఇన్‌ఛార్జీలు, తెదేపా ప్రధాన కమిటీ. అనుబంధ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన నారా భువనేశ్వరి

శాంతిపురం, జూలై 27 ప్రభాతవార్త



నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. కడపల్లిలోని తమ స్వగృహం వద్ద ఉదయం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను సావధానంగా విని వాటి పరిష్కారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికె ఎం ఉడా చైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు, సిఎంపి ఎ శ్రీకాంత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే

చిత్తూరురూరల్, జూలై 27 ప్రభాతవార్త:



చిత్తూరు శాసనసభ్యుడు గురజాల జగన్‌మోహన్ సామాన్య ప్రజలతో కలసి సంజయ్‌గాంధీనగర్‌లో గల అన్నా క్యాంటీన్‌లో మధ్యాహ్నం భోజనం చేసారు. రోజువారి కూలీలు, ఆటోడ్రైవర్లతో కలసి భోజనం చేస్తూ భోజనం ఎలా వుంది.. కడుపు నిండా సరిపోతుందా..రుచిగా వుందా అని ఆరాతీశారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తల్లికి వందనం, ఆటోడ్రైవర్ సేవలలో నిధులు అందాయా అని అడిగి తెలుసుకొన్నారు. గత ప్రభుత్వం పేదవాడికి రూ.5లకే అందించే భోజన పథకాన్ని రద్దు చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి ప్రకటించిన 48గంటల్లోనే చిత్తూరులో అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించానని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో కమీషనరు నరసింహప్రసాద్, కూటమినాయకులు మోహన్‌రాజ్,రాజేష్‌కుమార్‌రెడ్డిలోకేష్‌రెడ్డి,జయచంద్రనాయుడు,అనురాధ,సాధుదిలీస్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటిసి మైఖేల్ మృతి పార్టీకి తీరని లోటు

చిత్తూరురూరల్, జూలై 27 ప్రభాతవార్త:



చిత్తూరురూరల్ మండలం మాజీ జడ్పీటిసి, తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యక్షుడు కె. మైఖేల్ మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెలిపారు. సోమవారం గువ్వకల్లు గ్రామంలో మైఖేల్ మృతదేహానికి నాయకులతో కలసి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చుతూ, పార్టీ అన్ని విదాలుగా అండగా వుంటుందన్నారు. అంతకు ముందు గుడిపాల మండలం దాయంవారిపల్లె గ్రామంలో తొప్పాతిపల్లి మాజీ సర్పంచు మునిరత్నం కుమార్తె దీప మృతదేహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కూటమినాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తవణంపల్లె తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

తవణంపల్లె, జూలై 27 ప్రభాతవార్త:



జిల్లా హిందూ చైతన్యవేదిక, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐఖ్యవేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేవాలయాల భూముల అన్యాక్రాంతంపై సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ దేవాలయాల భూముల పరిరక్షించాలని, సహచట్టం–2005 అమలులో నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని, పీజీఆర్ఎస్ అర్జీలపై తప్పుడు ఎండార్స్‌మెంట్‌లను నిలిపివేయాలని, చెరువులు, వాగులు వంకల అన్యాక్రాంతంపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తూ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు.ఈమేరకు రెవెనూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సుదర్శన్‌నాయుడు, ఎస్.రాజేంద్రన్, హిందూ ఛైతన్యవేదిక జిల్లా అధ్యక్షుడు రామమూర్తి, నాయకులు అనంత పద్మనాభయ్య, మండల వైదు సంఘం నాయకులు మునిరత్నంనాయుడు, దూర్వాసులురెడ్డి, బాలకృష్ణారెడ్డి, మనోజ్‌రెడ్డి దేవా, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్‌కుమార్‌కు 'ఫ్రీడమ్ ఫినిషర్' గౌరవ పురస్కారం

తవణంపల్లె, జూలై 27 ప్రభాతవార్త:



రాజకీయ నాయకత్వం, ఎన్నికల వ్యూహాలు, ప్రజా పరిపాలనను ఆధునిక డిజిటల్ విధానాలతో అనుసంధానిస్తూ కాజకీయ అశావహులకు మార్గదర్శకత్వం అందిస్తున్న యువ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్‌కకుమార్‌కు చెన్నైలో ఆదివారం నిర్వహించిన ఫ్రీడమ్ బిజినెస్ కాన్‌క్లేవ్ కార్యక్రమంలో ప్రముఖ డిజిటల్ కోచ్, బెస్ట్ సెల్లింగ్ రచయిత సిద్దార్థ్ రాజశేఖర్ చేతుల మీదుగా 'ఫ్రీడమ్ ఫినిషర్' గౌరవ పురస్కారం లభించింది. 2018లో ఎంఐటి వరల్డ్ పీస్ యూనవర్సిటి పూణె నుండి దృవీకరణ రాజకీయ ప్రచార నిపుణుడిగా గుర్తింపు పొందిన ప్రశాంత్‌కుమార్ 2022-2026 మధ్య గ్రామ సర్పంచ్‌గా సేవలందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయం అంటే ఎన్నికల్లో గెలవడం మాత్రమే కాదు ప్రజల విశ్వాసాన్న గెలుచుకుని నాయకత్వాన్ని నిర్మించడమే నిజమైన విజయం అన్నారు.

## వేరుశనగ పంటలో ద్రవ జీవామృతం వినియోగం

పూతలపట్టు, జూలై 27, ప్రభాతవార్త



మండల పరిధిలో ఉన్న వావిల తోట పంచాయతీలో రైతు శ్రీనివాస పొలంలో వేరుశనగ పంటను డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ శివ శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎదుగుదల దశలో ఉన్నందున, పంట ఆరోగ్యంగా పెరిగి అధిక దిగుబడి రావడానికి ద్రవ జీవామృతాన్ని వినియోగిం చడం ప్రయోజనకరం, ఎకరానికి సుమారు 200 లీటర్ల ద్రవ జీవామృతాన్ని నీటితో కలిపి పొలంలో సమానంగా స్ప్రే చేయడం లేదా నేలపై పిచికారీ చేయడం మంచిదన్నారు. ద్రవ జీవామృతం వాడటం వల్ల నేలలో సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి, మొక్కలు పోషకాలను సులభంగా గ్రహిస్తాయన్నారు. దీంతో మొక్కల పెరుగుదల మెరుగుపడి, వేర్ల అభివృద్ధి బాగా జరుగుతుందన్నారు. పంట ఆరోగ్యంగా ఉండటంతో పాటు మంచి దిగుబడి పొందే అవకాశం ఉంటుందన్నారు. రైతులు వాతావరణ పరిస్థితులను గమనించి, ఎండ తక్కువగా ఉండే ఉదయం లేదా సాయంత్రం సమయంలో ద్రవ జీవామృతాన్ని వినియోగిస్తే మరింత మంచి ఫలితాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం ఎఫ్ఎంటి హేమలత కవిత రైతులు పాల్గొన్నారు.

28CTR4:28CTR4.qxd 7/27/2026 11:10 PM Page 1



# నెల్లూరు - చెన్నై జాతీయ రహదారిని ఆరు లైన్లుగా విస్తరించాలి

## - కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి

వెంకటగిరి, జూలై 27 ప్రభాతవార్త

పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికి అత్యంత కీలకమైన రహదారి ప్రాజెక్టులను తక్షణమే చేపట్టాలని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి లోక్‌సభ జీరో అవర్‌లో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శ్రీకాళహస్తి - తడ, గూడూరు- రాపూరు- రాజంపేట, ఊతుకోట-సత్యవేడు - తడ రహదారులను జాతీయ రహదారులుగా ప్రకటించి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మూడు రహదారులు తిరుపతి పార్లమెంటు పరిధిలోని పారిశ్రామిక, వ్యవసాయ, వాణిజ్య ప్రాంతాలను అనుసంధానించే కీలక మార్గాలని ఎంపీ తెలిపారు. ముఖ్యంగా శ్రీ సిటీ, మేనకూరు సెజ్, కృష్ణపట్నం పోర్టుతో అనుసంధానమైన ప్రాంతాల్లో రవాణా అవసరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. అలాగే నెల్లూరు-చెన్నై జాతీయ రహదారిపై రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్‌ను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కృష్ణపట్నం పోర్టు నుంచి భారీ సరుకు రవాణా, శ్రీ సిటీ, మేనకూరు సెజ్‌లలో పారిశ్రామిక



కార్యకలాపాల విస్తరణ కారణంగా ఈ మార్గంలో వాహనాల రద్దీ గణనీయంగా పెరిగిందని వివరించారు. ప్రస్తుతం ఉన్న నాలుగు లైన్ల రహదారి పెరిగిన రవాణా అవసరాలను తట్టుకోలేకపోతోందని, దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు, ప్రయాణ ఆలస్యం, రోడ్డు ప్రమాదాల ముప్పు అధికమవుతున్నాయని తెలిపారు. పారిశ్రామికాభివృద్ధి, వాణిజ్య విస్తరణ, ప్రజల ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నెల్లూరు-చెన్నై జాతీయ రహదారిని ఆరు లైన్లుగా విస్తరించడంతో పాటు శ్రీకాళహస్తి - తడ, గూడూరు - రాపూరు - రాజంపేట, ఊతుకోట - సత్యవేడు - తడ రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా ప్రకటించి అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ కోరారు. ఈ ప్రతిపాదనలు అమలైతే తిరుపతి పార్లమెంటు నియోజకవర్గంతో పాటు దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధి, ఆర్థిక పురోగతి, సరుకు రవాణా సామర్థ్యం, ప్రజల ప్రయాణ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని ఎంపీ పేర్కొన్నారు. కాగా

## మధ్యాహ్న భోజన పథకంలో మెనూ తప్పక పాటించాలి

### - డిప్యూటీ డీఈవో ఓ సనత్ కుమార్

బాలాయపల్లి, జూలై 27, ప్రభాతవార్త



మధ్యాహ్న భోజన పథకంలో తప్పనిసరిగా మెనూ పాటించాలని డివిజన్ విద్యాశాఖ అధికారి ఓ సనత్ కుమార్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ ప్రైమరీ పాఠశాలలను గూడూరు డివిజన్ విద్యాశాఖ అధికారి ఓ సనత్ కుమార్, ఎంఈఓలు నాగేశ్వరరావు, బి ప్రదీప్ కుమార్ తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డును పరిశీలించి విద్యార్థుల సంఖ్యను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని రుచి చూసి పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని సూచించారు. పాఠశాలల్లో తాగునీరు ఆహారం కంపెనీపై ఎంత మేరకు పారదర్శకత ఉందో తెలియజేయాలి అన్నారు. క్షేత్రస్థాయిలో ఒక విధంగా ఉండగా నివేదికలో మోలోప విధంగా ఉన్నాయని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గకూడదని సూచించారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు.

## కేసీఎన్ గుంట సచివాలయాన్ని ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ

సూళ్లూరుపేట, జూలై 27, ప్రభాతవార్త

సూళ్లూరుపేట మండల పరిధిలోని కేసీఎన్ గుంట సచివాలయాన్ని ఎంపీడీవో వై వెంకటేశ్వరరావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో రికార్డులను, సిబ్బంది హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం కొచ్చే ప్రజలకు న్యాయం చేసే విధంగా పనిచేయాలని కోరారు. ప్రజా సమస్యల పట్ల



నిర్లక్ష్యం చూపితే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సేవలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పారదర్శకంగా పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో సచివాలయ సిబ్బంది సూచించారు.

## కలుజును పూడ్చివేస్తున్నారని తాసిల్దార్‌కు ఫిర్యాదు



వెంకటగిరి, జూలై 27, ప్రభాతవార్త

మండలంలోని జీకేపల్లి గ్రామంలోని చెరువుకున్న కలుజును కొంతమంది కాంట్రాక్టర్లు పూర్తి వేస్తున్నట్లు వైసిపి పార్టీ విభాగం నియోజకవర్గం అధ్యక్షులు ఆరి శంకరయ్య తాసిల్దార్ పి. శిరీషకు ఫిర్యాదు చేశారు. జీకేపల్లి గ్రామంలో సర్వే నంబర్ 54లో 28.620 సెంట్లల్లో చెరువు ఉందని తెలిపారు. కొందరు కాంట్రాక్టర్లు పనుల కోసం కలుజు కాలువలను పూడ్చి వేశారని తెలిపారు. కలుజు కాలువ పూడిపోవడంతో పొలాలకు నీరు పాడడం లేదని తెలిపారు. విచారణ జరిపి న్యాయం చేస్తామని తాసిల్దార్ తెలిపారు. పలు సమస్యలపై ప్రజా ఫిర్యాదుల వేదికలో వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు న్యాయం చేయాలి



వాకాడు, జూలై 27 ప్రభాతవార్త

వాకాడు మండలం దుగరాజపట్నం పంచాయతీ పరిధిలోని కొండూరు పాలెం సముద్రం తీరాన నివసిస్తున్న మత్స్యకారులు సోమవారం పేదల భూములు ఇప్పించి న్యాయం చేయాలని తాసిల్దార్ కార్యాలయం ఎదుట మత్స్యకారులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్‌కు మత్స్యకారుల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. తహసిల్దార్ వివరణ మేరకు కొండూరు పాలెం అంజలాపురం గ్రామాలలో పేదలు భూములు కబ్జా జరిగాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని తదితర ఆదేశాలు చిన్న వెంటనే సమస్యను పరిష్కరిస్తామని మత్స్యకారులకు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

### - మాజీ ఏఎంసీ చైర్మన్ పులికల్లు రాజేశ్వరరావు



వెంకటగిరి, జూలై 27, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంలోని అభివృద్ధి సాధ్యమని మాజీ ఏఎంసీ చైర్మన్ పులికల్లు రాజేశ్వరరావు తెలిపారు. పట్టణంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మందు ఇచ్చిన హామీలన్నిటిని సీఎం చంద్రబాబు నాయుడు నెరవేర్చినట్లు తెలిపారు. చిన్నారులందరికీ తల్లికి వందనం 15 వేల రూపాయలు ఖాతాల్లో వేసినట్లు తెలిపారు. వైసిపి పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ విరివిగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని 700 కోట్ల రూపాయలతో ఆలతో పాటు రిజర్వాయర్ పనులను త్వరలో ప్రారంభించినట్లు తెలిపారు. రామకృష్ణ ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ విశ్వనాథం, పట్టణ పార్టీ అధ్యక్షులు అవ్వరు సత్యనారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ గంగోటి నాగేశ్వరరావు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, నరసింహులు, మల్లారం బాబు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

### - ఏజిఎం రియాజ్

వెంకటగిరి, జూలై 27, ప్రభాతవార్త



విద్యార్థి దశలు ఉండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని నారాయణ విద్యాసంస్థల ఏజీఎం రియాజ్ తెలిపారు. వెంకటగిరిలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పాఠశాల స్థాయిలో విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన క్యాబినెట్ ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థుల చేత ప్రమాణ స్వీకార కార్యక్రమం చేయించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు రాజ్యాంగం గురించి కూడా తెలుసుకోవాలని తెలిపారు. ప్రిన్సిపాల్ మహేష్ మాట్లాడుతూ గెలుపొందిన విద్యార్థులు నాయకత్వంతో పాటు సేవా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. నాయకత్వం అంటే అధికారం కాదు బాధ్యత అని తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హై స్కూల్ కోఆర్డినేటర్ జన్నత్, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ వెన్నెల, ఈ ఛాన్స్ వైస్ ప్రిన్సిపాల్ సోహిని, ఏవో మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకోవాలి

సూళ్లూరుపేట, జూలై 27, ప్రభాతవార్త



విద్యార్థులు అంతరిక్ష పితామహుడుగా పేరుందిన మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహ స్థాపన కమిటీ కన్వీనర్ షేక్ ఉస్మాన్ భాష అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అబ్దుల్ కలాం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కలాం కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్రంలోని ధవళేశ్వరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని జెస్సి శక్తి శాట్ ఉపగ్రహ తయారీలో భాగస్వామి కావడం అబ్దుల్ కలాం స్ఫూర్తితో నాని అన్నారు. ఈ సందర్భంగా సైన్స్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు డిక్షనరీలు, ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె ఎస్ సాయిరాం, ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయురాలు దీపిక తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

### - మండల టిడిపి అధ్యక్షులు రాయి సత్యం నాయుడు

బాలాయపల్లి, జూలై 27, ప్రభాతవార్త



ఒటమి ప్రభుత్వ తోనే అభివృద్ధి సాధ్యమని మండల టిడిపి అధ్యక్షులు రాయి సత్యం నాయుడు తెలిపారు. మండలంలోని మన్నూరు మిట్ట బీసీ కాలనీలో రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం ఇంటింటా ప్రచారం నిర్వహించిన టిడిపి నాయకులు జడపల్లి కోటేశ్వర గౌడ్, తాళ్లూరు ప్రసాద్ నాయుడు, మండల టిడిపి అధ్యక్షులు రాయి సత్యం నాయుడులు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను టిడిపి నాయకులు వివరించారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేసింది అని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఇంటిలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అందరికీ తల్లికి వందనం ఇచ్చిందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయక నాశనం చేసింది విమర్శించారు.

# యువతకు మెరుగైన ఉపాధి : జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్..



తిరుపతి కలెక్టరేట్, జూలై 27 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తోందని, నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించేలా పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలని, పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి) జరిగిన సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సింగిల్ డెస్క్ విధానంలో మే 2026 జూలై 2026 వరకు 178 పరిశ్రమలకు గాను 124 అనుమతులు ఇచ్చామని మరో 54 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమలు పరిశీలన కమిటీకి అందిన మేరకు 11 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ. 2.92 కోట్లు అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సిడీ 9 ,విద్యుత్ సబ్సిడీ 1, వడ్డీ రాయితీ 1, యూనిట్లకు ఆమోదించారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ప్రింటింగ్ క్లస్టర్, తిరుపతి, కలంకారీ క్లస్టర్, శ్రీకాళహస్తి, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్, ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షి ంచి వేగవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు వివరిస్తూ నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ మరియు ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపారని తెలిపారు. పరిశ్రమలకు సంబందించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఏపిఐఐసి ద్వారా భూమి కేటాయించబడిన పరిశ్రమలు వివిధ దశలలో వున్నాయని,ఇంకా ప్రారంభించని వాటిని త్వరిత గతిన ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఇంచార్జి మునిసిపల్ కమీషనర్ శారదా దేవి, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి విజయ భరత్ రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, డిపిఓ సుశీలా దేవి, డి ఆర్ డి ఏ పిడి శోభన్ బాబు, కార్మిక శాఖ అధికారి, చిన్న లాల్లప్ప, ఆర్ అండ్ బి ఎస్ సి రాజా నాయక్, ఎల్ డి ఎం రవి కుమార్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ మురళి కృష్ణ, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్, లోకనాథం, మార్కెటింగ్ అధికారి సురేంద్ర బాబు, పొల్యూషన్ కంట్రోల్ అధికారి రాజశేఖర్, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి విద్యార్థులకు ఆటల పోటీలు : ఎంఇఓ

వెంకటగిరి, జూలై 27, ప్రభాతవార్త

అమరావతి ఛాంపియన్షిప్ 2026, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్షిప్ - 2026లో భాగంగా 12 క్రీడాంశాలలో వెంకటగిరి నియోజకవర్గ స్థాయి బాల, బాలికల క్రీడా జట్ల ఎంపికలు ఏపీఆర్ఎస్ గురుకుల పాఠశాల నందు ఈ నెల 28 మరియు 29 తేదీలలో నిర్వహిస్తున్నట్టు ఎంఈఓ కొండయ్య నాయుడు తెలిపారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, చెస్, బాస్కెట్ బాల్, యోగ, 29 తేదీ అథ్లెటిక్స్, హాకీ, ఆర్చరీ, బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, బ్యాడ్మింటన్ క్రీడాంశాలందు జట్ల ఎంపికలు జరుగుతాయి అన్నారు. విద్యార్థులు పోటీల్లో పాల్గొనాలని కోరారు.



తిరుపతి జిల్లా పౌర సంబంధాల అధికారిగా (డీపీఆర్వో) బాధ్యతలు స్వీకరించిన పూజారి సరస్వతి బాయి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం. తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త

## నగరపాలక సంస్థకు 36 వినతులు : కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, జూలై 27 ప్రభాతవార్త



నగరపాలక సంస్థ కార్యాల యంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 36వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 16 మంది, కార్యాలయంకు నేరుగా వచ్చి 20 మంది వినతులు సమర్పించి తమ సమస్యలు తెలిపారు. కాగా సంజీవయ్య కాలనీలో ఇంటి ముందు ప్రమాధకరంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించాలని, పట్నూల్ వీధిలో సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని, ఎస్.ఎల్.వి నగర్ నందు మా ఇంటి పక్కన ఎటువంటి అనుమతులు లేకుండా, సెట్ బ్యాక్ వంటివి లేకుండా నాలుగు అంతస్థుల భవనం నిర్మిస్తుండడం వలన ఇబ్బందిగా ఉందని, కొత్తపల్లి నందు నూతనగా కాలువలు, తాతయ్య గుంట గంగమ్మ గుడి ఎదురుగా తోపుడు బండ్లు పెట్టడం వలన ఇబ్బందిగా ఉందని, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, వీధి కుక్కలను నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, రెవిన్యూ ఆఫీసర్ రవి, డి.ఈ.లు ఏసీపీ మూర్తి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, మేనేజర్ హాసీమ్, శానిటరీ సూపర్ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే పేదల అభివృద్ధి

వాకాడు, జూలై 27, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలోనే పేదలు అభివృద్ధి అని టిడిపి సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన వాకాడులో చర్చి కాలనీ ఆవరణంలో గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాల కరపత్రాన్ని ఇంటింటి ప్రచారంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుండి పేదల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వా అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు, ఆయన వెంట టిడిపి కొండయ్య, హర్ష, నిర్మల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## చిత్తూరు యువతి భవ్యశ్రీతో ముచ్చటించిన ప్రధాని

### - వికసిత్ వైబ్రెంట్ విలేజ్ కార్యక్రమంలో ప్రధాని వర్చువల్ సంభాషణ

చిత్తూరు, జులై 27 ప్రభాతవార్త:



చిత్తూరు జిల్లాకు చెందిన భవ్యశ్రీతో ప్రధాని నరేంద్రమోడి సోమవారం వర్చువల్ విధానంలో ముచ్చటించారు. వికసిత్ వైబ్రెంట్ విలేజ్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడి దేశ వ్యాప్తంగా 250 మంది యువతతో వర్చువల్‌గా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ముచ్చటించారు. చిత్తూరు జిల్లాకు చెందిన భవ్యశ్రీతో ప్రధాని ప్రత్యేకంగా మాట్లాడుతూ ముందుగా భవ్యశ్రీని పరిచయం చేసుకోవాలని కోరిన ప్రధాని మోడి, ఆమె ఏ గ్రామంకు వెళ్ళింది! ఎంపిక ఎలా జరిగింది! వెళ్ళడానికి ముందు ఎలాంటి సందేహాలు, భయాలు వున్నాయో ఆమెను ప్రధాని అడిగి తెలుస కున్నారు. ప్రధాని మోడితో భవ్యశ్రీ వర్చువల్‌గా మాట్లాడుతూ చదువుతో పాటు కొత్త విషయాలు నేర్చుకోవాలనే ఆసక్తితో మై భారత్ వేదికలో చేరి వివిధ క్విజ్ పోటీల్లో పాల్గొనడం ద్వారా తాను వికసిత్ వైబ్రెంట్ విలేజ్ కార్యక్రమంకు ఎంపియ్యానన్నారు. ఉత్తరాఖండ్‌లోని హర్షిల్ లోయకు వెళ్ళే ముందు అక్కడి వాతావరణం, ఆహారం, సంస్కృతి గురించి కొంత భయం వున్నప్పటికీ అక్కడ ప్రజలు, అధికారులు ఎంతో ఆప్యాయంగా స్వాగతించడంతో ఆ భయం పూర్తిగా తొలగిపోయిందని ఆమె ప్రధానితో చెప్పారు. అలాగే తాను అక్కడ ఇండో టిబెటల్ బోర్డర్ పోలీస్ సిబ్బందిని కలుసుకుని వారి క్రమశిక్షణ, దేవభక్తి, సేవా తత్వంను చూసి భారతీయురాలిగా తనకు గర్వంగా అనిపించిందన్నారు. అలాగే ముఖ్వా గ్రామంలోని హోమ్‌స్టేలో బస చేసిన సమయంలో స్థానిక కుటుంబ సభ్యులు తమ ఇంటి వారిలా ఆదరించారని, కేవలం ఏడు రోజుల్లోనే ఇంట్లో వున్న అనుభూతి కలిగిందని ఆమె ప్రధానికి వివరించారు. అలాగే దేశంలో వివిధ ప్రాంతాల నుండ వవిచ్చన యువతతో కలిసి ఒక కుటుంబంలా మమేకమయ్యామని అదే ఏక్ భారత్ శ్రేష్ట భారత్ స్ఫూర్తికి నిదర్శనం అన్నారు. హర్షిల్‌లోని 5 డిగ్రీల చలికి మొదట భయపడ్డానని, అయితే మై భారత్ అధికారులు అందించిన జాకెట్లు, గ్లౌజులు, టోపిలు, ఉన్ని దుస్తుల కారణంగా తమకు ఎలాంటి ఇబ్బంది కలుగలేదన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడి మాట్లాడుతూ రాజకీయాల్లో రాకముందే సరిహద్దు గ్రామాలను సందర్శించే అవకాశం తనకు లభించిందని, అధికారంలోకి వచ్చిన అనంతరం కూడా ప్రతి సంవత్సరం సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న సైనికులతో కలిసి దీపావళి జరుపుకోవడం తనకు అనవాయితీగా మారిందన్నారు. అలాగే సరిహద్దు గ్రామాలు దేశానికి చివరి గ్రామాలు కావని, దేశానికి తొలి గ్రామాలు అని కేంద్ర ప్రభుత్వం గుర్తించి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

## శాకాంబరి అలంకారంకు 4 టన్నుల కూరగాయలు విరాళం



కాణిపాకం, జూలై 27 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం ఆషాడ పౌర్ణమి సందర్భంగా ఈనెల 29న జరుగనున్న శాకాంబరి అలంకారంకు దాతలు సోమవారం నాలుగు టన్నుల కూరగాయలను విరాళంగా అందజేశారు. ఆసాడ పౌర్ణమి సందర్భంగా దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వరాయంలంలోని శ్రీమరగదాంభికా దేవి, దుర్గాదేవి అమ్మవార్లకు, ప్రధాన ఆలయంలో శాకాంబరి అలంకారం (వివిధ రకాల కూరగాయలు,పండ్లుతో) నిర్వహించనున్నారు. ఈమేరకు శాకంబరి అలంకారంకు కావలసిన కూరగాయలుప, పండ్లును భక్తులు, దాతలు విరాళంగా అందజేయాలని ఆలయ అధికారుల సూచన మేరకు పలమనేరు కూరగాయల మార్కెట్‌కు చెందిన రవీంద్రరెడ్డి వారి మిత్రబృందం నాలుగు టన్నుల వివిధ రకాల కూరగాయలను విరాళంగా ఆలయానికి అందజేశారు. ఈకూరగాయలను ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ కోదండపాణి, ఇన్‌చార్జి చిట్టిబాబులకు అందజేశారు.

# 1 నుంచి ఆడికృత్తిక మహోత్సవాల్ని ఘనంగా నిర్వహించాలి!

## చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్



శ్రీకాళహస్తి, జూలై 27 ప్రభాతవార్త

ఆగస్టు 1 నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆడికృత్తిక మహోత్స వాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి నెల ఓ ఉత్సవం నిర్వహిస్తున్నారు.ఈ నెపధ్యంలో ఈ నెల 17 నుంచి అంగరంగ వైభవంగా ద్రౌపదీ సమేత ధర్మరాజుల బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించిన ఆలయాధికారులు, పాలకులు ప్రస్తుతం ఆడికృత్తిక మహోత్సవాలకు సిద్దమౌతున్నారు. మరో నాలుగు రోజుల్లో ప్రారం భం కానున్న ఉత్సవాలకు అధికారులు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు.ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో ఆగస్టు 1 అంకుర్పారణతో ప్రారంభం అయ్యే ఉత్సవాలు కుమారస్వామితిప్పపై భక్తుల బాగస్వామ్యంతో ఉత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలు మన సంప్రదాయాలు, సంస్కృతికి నిదర్శనాలని ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ అన్నారు. ఆయన మాట్లాడుతూ నెల నెలా ఓ ఉత్సవంతో నిత్యకళ్యాణం పచ్చతోరణం అన్నట్లు పట్టణం కళ కళ లాడుతుంద న్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి ఆలయం హృదయమని దీనిపై ప్రతి ఒక్కరి కన్ను ఉంటుందన్నారు.ఇక్కడి పాలన పారద ర్శకంగా సాగాలన్నారు. ఒక్క మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో దర్శనం తప్ప మిగిలిన అన్ని ఉత్సవాలు కూడా జనంతో సంబంధం ఉన్నవే అన్నారు. ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలు విజయవం తంగా జరిపిన అధికారులు అదే స్ఫూర్తితో రాబోవు ఆడికృత్తిక మహోత్సవాల్ని ఇంకా బాగా జరపాలని చైర్మెన్ అధికారులను కోరారు. ఆగస్టు 1 నుంచి ఆలయంలోనూ, 5నుంచి విజ్ఞానగిరిపై జరిగే మహోత్సవాలను కూడా అంతే ప్రణాళికతో పోలీసుల సహకారంతో విజయవంతం చేస్తామన్నారు.తాను ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా ఇఒ వెకటేశులు బాధ్యతలు చేపట్టిన తరువాత వచ్చిన మొదటి ఉత్సవాలు ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్ని ప్రజల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించటంతో మంచి పేరు వచ్చిందన్నారు. అలాగే ఆడికృత్తిక మహోత్సవాల్ని కూడా గతంలో నిర్వహించని రీతిలో నిర్వహించాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సూచించారని ఈ మేరకు అధికారులకు ఏర్పాట్ల గురించి వివరించామన్నారు.ఆగస్టు 1న అంకురార్పణ, 2 ధ్వజారోహణం ఈ నెల 5 భరణి, 6 ఆడికృత్తిక, 7న తెప్పోత్సవం, 8న కళ్యాణోత్సవం నిర్వహించబడుతుందని వివరించారు.

# తిరుపతి డివిజన్

## ప్రజల మన్ననలు పొందుతున్న కూటమి ప్రభుత్వం



పుత్తూరు, జూలై 27 ప్రభాతవార్త:

గత రెండు ఏళ్ళుగా అమలవుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల వల్ల కూటమిప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతుందని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డెరెక్టర్,క్లస్టర్ ఇన్‌చార్జి గంజి మాధవయ్య తెలిపారు.సోమవారం రూరల్ మండలంలోని తొర్రూరు పంచాయితి ఆనంభట్టు గ్రామములో జరిగిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు,మహిళలకు ఆర్టీసిబస్సులో ఉచితప్రయాణం, ప్రతి సంవత్సరం ఆటోడ్రైవర్లకు రూ.15000 వేలు,మత్స్యకారులకు రూ.20000వేలు,ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాల వల్ల కూటమిప్రభుత్వంపై ప్రజల్లో బలంగా నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు.వైసిపి పాలనలో నష్టపోయిన రాష్ట్రాన్ని అభివృద్దిపథంలో నడిపించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.అనంతరం కూటమిప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో రూరల్‌పార్టీ అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు ఆరవ బాలాజీ,హేమంత్‌కుమార్,బూత్ ఇన్‌చార్జి మహేష్,టిడిపి నాయకులు జెసిబి చిన్న,మునీంద్ర,హరిగోపాల్,మోహన్,సుబ్బు,విజయ్,గ్రామస్థులు పాల్గొన్నారు.

# పాకాల పోలీసుల సమయస్ఫూర్తి

## ఇద్దరు విద్యార్థులను సురక్షితంగా తల్లికి అప్పగించిన ఎస్ఐ



పాకాల, జూలై 27, ప్రభాతవార్త

విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించిన పాకాల పోలీసులు, తల్లిదండ్రులకు దూరమై భయాందోళనతో ఉన్న ఇద్దరు బాలురను సురక్షితంగా వారి తల్లి చెంతకు చేర్చారు. పాకాల మహిళా సబ్ ఇన్‌స్పెక్టర్ నాగమంజుల సమయానుకూలంగా స్పందించి ఈ బాధ్యతను పూర్తి చేశారు. పాకాల బస్టాండ్ ఆవరణలో శాంతిభద్రతల తనిఖీ, గస్తీ నిర్వహణలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్.ఐ నాగమంజుల, అక్కడ అనుమా నాస్పదంగా ఒంటరిగా తిరుగుతున్న ఇద్దరు బాలురను గమనించారు. వారిని పిలిచి విచారించగా, వారు పి. యాజ్ఞేష్ (13) తండ్రి: పి. జగదీష్, 8వ తరగతి, పి. లక్ష్మీపతి (13) తండ్రి: పి. పుష్పరాజ్, 8వ తరగతి ఇద్దరు ఉగ్రణంపల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్నారని, గ్రామం: పెద్దరాజుపల్లి, శాతంబాకం పంచాయతీ, పెనుమూరు మండలం అని తెలియజేసారు. బాలురు ఇద్దరూ దారి తప్పి బస్టాండ్‌కు చేరుకున్నట్లు గుర్తించిన ఎస్.ఐ నాగమంజుల, తక్షణమే బాలురకు ధైర్యం చెప్పి, వారి సమక్షంలోనే కుటుంబ సభ్యుల చిరునామా, వివరాల ద్వారా ఆచూకీ సేకరించారు. అనంతరం బాలుర తల్లికి సమాచారం అందించి పాకాల బస్టాండ్ వద్దకు పిలిపించారు. తగిన విచారణ అనంతరం ఇద్దరు బాలురను క్షేమంగా ఆమెకు అప్పగించారు. వేగంగా స్పందించిన ఎస్.ఐ నాగమంజుల, పాకాల పోలీసు సిబ్బందిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

# హామీలు అమలు పరచటమే లక్ష్యం : ఎంఎల్ఏ

తొట్టంబేడు, జూలై 27 ప్రభాతవార్త



ఎన్నికల ముందు రావటం హామీలు ఇవ్వటం తరువాత అరచేతిలో స్వర్గం చూపటం కూటమికి చేతకాదని శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం తొట్టంబేడు మండలం కొత్తకండ్రిగ గ్రామం నుంచి ఇంటింటికి మీ ప్రభుత్వం కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన రెండేళ్ళలో ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు చెప్పని మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, పరిశ్రమల స్థాపన, సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు,నిరుద్యోగుల కోసం ప్రణాళికలు, విద్యాసంస్కరణలను గురించి వివరించారు. పంచాయతీలకు వచ్చిన నిధులను కరెంటు చార్జీలకు సర్దుబాటు చేసుకునే వారని కానీ కూటమి అధికారం చేపట్టిన తరువాత డెప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పంచాతీలకు నిధులు అందించి ప్రతి గ్రామంలో రోడ్డు సదుపాయంకల్పిస్తున్నట్లు వివరించారు. అంతేకాక ఎంతో కాలంగా తిరుపతికి వెళ్ళాలంటే రోడ్ల దుస్థితికి స్వస్తి చెప్పారన్నారు.నేడు 6లేన్లతో ప్రయాణం ఎంతో సలభతరమైందన్నారు. ప్రతి గ్రామానికి ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. తొట్టంబేడు మండలంలో సాగునీటితో పాటు ఈ మండలంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ద చూపుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో తిరుపతి పార్లమెంట్ ఇన్‌చార్జి పనబాక లక్ష్మి, మాజీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు,మాజీ జడ్‌పిటిసి వెంకటాచలం,లెక్కల మురళినాయుడు, జయచంద్రనాయుడు,కమలాకర్,ప్రతాప్‌రెడ్డిలతో కలసిఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి ఇంటింటికి వెళ్ళి ప్రజల్ని పలకరిస్తూ అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను అందించారు.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

వరదయ్యపాలెం, జూలై 27 ప్రభాతవార్త

మండలంలోని ఓ పేద కుటుంబం నివాస గృహం అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన నేపథ్యంలో, సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బాధిత కుటుం బాన్ని పరామర్శించి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వరదయ్యపాలెం మండల ఎమ్మార్వో కార్యాలయం వద్ద అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే, పేద ప్రజలకు ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు సకాలంలో చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# 1న మృత్యుంజయ ఆలయం వద్ద సహస్రఘటాభిషేకం

శ్రీకాళహస్తి,జూలై 27 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత కొంత కాలంగా వర్షాభావంతో పంటలు ఎండుతుండగా,పశువులు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక మంచినీటి కొరతతో గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఎల్‌నినో ప్రభావం ఈ ప్రాంతాలపై అధికంగా పడింది. సాధారణంగా ఇలాంటి వర్షాభావ పరిస్తితి ఏర్పడినపుడు ఆలయంలోని మృత్యుంజయస్వామికి అభిషేకించే ఆచారం ఉంది.ఈ మేరకు దేవాదాయశాఖ ఆదేశాలతో ఇక్కడి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద 'సహస్రఘటాభిషేకం' నిర్వహించుటకు నిర్ణయించినట్లు ఆలయ ఇఒ బికె వెంకటేశులు వివరించారు.ఈ మహత్తర కార్యక్రమాలను ఆగస్టు 1న నిర్వహించుటకు నిర్ణయించినట్లు తెలిపారు.

# జాతీయ రహదారిపై మినీ వాహనం బోల్తా

తొట్టంబేడు జూలై 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నాయుడుపేట జాతీయ రహదారిపై జామ్ జామ్ హోటల్ సమీపంలో ఒక మినీ అశోక్ లేలాండ్ వాహనం అదుపుతప్పి పల్టీ కొట్టింది. తొట్టంబేడు ఎస్సై బి బాలకృష్ణ తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి.పీలేరు నుండి నాయుడుపేటకు సోలార్ పరికరాలు తీసుకెళ్తున్న ఈ వాహనం సుమారు సాయంత్రం టైర్ పంచరైన కారణంగా అదుపుతప్పి రోడ్డు పక్కకు ఒరిగింది.ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. అయితే వాహనం మరియు అందులోని సోలార్ పరికరాలు దెబ్బతిన్నాయి. సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఐబి.బాలకృష్ణ తొట్టంబేడు పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా వాహనాన్ని తొలగించారు.

# షర్మిలారెడ్డి త్వరగా కోలుకోవాలి

శ్రీకాళహస్తి జూలై 27 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి త్వరగా కోలుకోవాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పూజలు నిర్వహిస్తున్నారు. మొక్కులు మొక్కుకుంటూ కొబ్బరి కాయలు కొడుతున్నారు. ఇటీవల ఆమెకి శాస్త్ర చికిత్స జరిగిన నేపథ్యంలో వారు త్వరగా కోలుకోవాలని తిరుపతి జిల్లా డి సి సి అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో సూళ్లూరుపేట చెంగాలమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త వెంకటాచలపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు హరిబాబు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు సునీల్ రెడ్డి, సుధా యాదవ్, సూళ్లూరుపేట కాంగ్రెస్ నాయకులు కిరణ్,శ్వేత, విజయ్, రమేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# తిరుపతి యోగా పోటీల్లో సత్తా చాటిన ఐసర్ విద్యార్థులు

శ్రీకాళహస్తి జూలై , 27 ప్రభాతవార్త



తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన తిరుపతి జిల్లా స్థాయి యోగాసన పోటీలు - 2026లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్) విద్యార్థులు పలు పతకాలు సాధించి సంస్థకు గర్వకారణంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్‌కు అనుబంధంగా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీచే గుర్తింపు పొందిన తిరుపతి యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఈ ప్రతిష్టాత్మక పోటీని నిర్వహించింది.అసాధారణమైన క్రమశిక్షణ, చురుకుదనం పట్టుదలను ప్రదర్శిస్తూ, ఐసర్ క్రీడాకారులు వివిధ విభాగాలలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. విద్యా, క్రీడలు, ఆరోగ్యంలో శ్రేష్ఠతను ప్రోత్సహించడం ద్వారా సంపూర్ణ అభివృద్ధిని పెంపొందించాలనే సంస్థ యొక్క నిబద్ధతను ప్రతిబింబించింది.వివిధ పోటీల్లో . సీనియర్, 18-28 పురుషులు ఆర్టిస్టిక్ పెయిర్ స్వర్ణ పతకం. జీవశాస్త్ర విభాగం, బీఎస్ఎంఎస్ 2024దేబాశిస్ పుహన్ మరియు సుభమ్ కబడే రజత పతకం, సాంప్రదాయం సీనియర్ఏ,భౌతికశాస్త్ర 28-35 మహిళలు విభాగంలో వి. భట్ కాంస్య పతకం.. - సాంప్రదాయం సీనియర్ఏ, 28-35 పురుషులు జీవశాస్త్ర విభాగంలో ఆదిత్య విలాస్ భాస్కరవర కాంస్య పతకం, సాంప్రదాయం సీనియర్, 18-28 పురుషులు జీవశాస్త్ర విబాగంలో దేబాశిస్ పుహన్ కాంస్య పతకాలు సాధించారు. యోగాసనం పట్ల వారి పట్టుదల, అంకితభావం మరియు అభిరుచికి నిదర్శనమైన ఈ అద్భుతమైన విజయాలు సాధించిన పతక విజేతలందరికీ సంస్థ హృదయపూర్వక అభినందనలు తెలిపింది. ఐఐఎస్ఈఆర్ తిరుపతి బృందం యొక్క అద్భుతమైన ప్రదర్శనలో కీలక పాత్ర పోషించిన, యోగా శిక్షకులు కుమార రాజు బండి అంకితభావంతో కూడిన శిక్షణ, మార్గదర్శకత్వం, నిరంతర ప్రోత్సాహానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల పర్యవేక్షకులు కోప్లి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలలో తిరుపతి జిల్లాకు ప్రాతినిధ్యం వహించడానికి సిద్ధమవుతున్న పతక విజేతలందరికీ నేను అభినందనలు తెలియజేస్తూ, వారు అన్ని విధాలా విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను." ఐఐఎస్ఈఆర్ తిరుపతి, పతక విజేతలందరికీ, అభినందించారు. యోగా శిక్షకుడు కుమార రాజు బండి , శారీరక విద్య శిక్షకుడు గజేంద్ర ఈ విజయంతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికీ అభినందనందించారు, అర్హత సాధించిన వారికి రాబోయే రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆశీర్వదించారు.

# భూముల వివరాలు ఆన్ లైన్లో నమోదు చేయండి

తొట్టంబేడు జూలై 27 ప్రభాతవార్త

మండలంలోని చేమూరు దళితుల భూముల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి 1బీలు వచ్చేలా చూడాలని సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి ఆర్డీవోకు విజ్ఞప్తి చేశారు. పీజిఆర్ఎస్ సందర్భంగా చేమూరు దళితులతో కలిసి సోమవారం ఆయన ఆర్డిఓ భానుప్రకాష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. 20 ఏళ్ల కిందట దళితులకు భూములు పంచినా, ఇప్పటివరకు వివరాలను ఆన్లైన్లో నమోదు చేయకపోవడం బాధాకరమని మణి వాపోయారు. ఫలితంగా దళితులు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలకు నోచుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి దళితుల భూముల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి 1బీలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, చేమూరు దళితులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం 2 ఏళ్ల పాలనపై అవగాహన

శ్రీకాళహస్తి, జూలై 27 ప్రభాతవార్త



"కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు పూర్తయిన" సందర్భంగా .."మీ ఇంటికి మీ సుదీర్ అన్న" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వార్డు ఇంచార్జ్ నాగమల్లి దుర్గాప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ గాదిపాకుల గోపీనాథ్, యూనిట్ ఇంచార్జ్ వినయ్ కుమార్, వజ్రం కిషోర్ బాబు, బూత్ ఇంచార్జ్‌లు సాజిద్, ప్రతాప్ రెడ్డి, బాలాజీ, హరి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు కొమ్మ విరిగి విద్యుత్ స్తంభాలు, పల్సర్ బైక్ ధ్వంసం

సత్యవేడు, జూలై 27 ప్రభాతవార్త:



సత్యవేడు ఫారెస్టు కార్యాలయ ప్రాంగణంలోని మర్రిచెట్టు సోమవారం పడిపోవడంతో విద్యుత్ తీగలతో పాటు నాలుగు స్తంభాలు దెబ్బతిని కింద పడిపోయాయి. దీంతో ఫారెస్టు బంగాళా పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సమాచారం అందుకున్న స్థానిక విద్యుత్‌శాఖ ఏఇ వాసుదేవయ్య సంఘటనా స్థలం చేరుకుని యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. ఇందులో భాగంగా జేసీబీ వాహనాన్ని రప్పించి విరిగిన విద్యుత్ స్తంభాలను తొలగించడం జరిగింది. దీంతో పాటు నాలుగు కొత్త విద్యుత్ స్తంభాలను ఆగ మేఘాల మీద తెప్పించి సిబ్బంది ద్వారా నాటారు. విద్యుత్ తీగల కూడా లాగే ప్రక్రియ కొనసాగుతోంది. మరో గంటలో విద్యుత్ సరఫరా కూడా పునరుద్ధరించే అవకాశాలు ఉంది. అయితే కొన్ని వందల సంవత్సరాల క్రితం ఫారెస్టు ప్రాంగణంలో పెరిగిన ఊడల మర్రిచెట్టును ఆవాసంగా చేసుకుని కొన్నివేల గబ్బిలాలు జీవిస్తున్నాయి. అయితే సోమవారం ఉదయం అనుకోకుండా మర్రి చెట్టు కొమ్మలు కొన్ని పడిపోవడంతో గబ్బిలాల ఆహాకారాలు మిన్నంటాయి.

# కాసరంలో "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం..

తొట్టంబేడు, జూలై 27 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం కాసరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ పథకాలగురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ చింతపట్ల భాస్కర్ నాయుడు, యూనిట్ కో కన్వీనర్ చెన్ను, రాఘవులు యాదవ్, బూత్ కన్వీనర్లు బొర్రా గిరి, బింగి బాలాజీ, గ్రామ కమిటీ అధ్యక్షులు పర్చూరు వెంకటరమణ గౌడు,నాయకులు రాజేంద్ర నాయుడు, రవి మోహన్, సుబ్రహ్మణ్యం, గోపి, తిరుమల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థి ప్రతినిధుల ప్రమాణ స్వీకారోత్సవం

శ్రీకాళహస్తి జూలై 27 ప్రభాతవార్త




శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన వ్యక్తిత్వం, సేవాభావం, క్రమశిక్షణను పెంపొందించే లక్ష్యంతో విద్యార్థి ప్రతినిధుల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి వాస్తవ్యులు తేజో భారత్ వ్యవస్థాపకురాలు, సామాజిక సేవకు 2020లో సౌత్ ఇండియా ఉమెన్ అచీవర్ అవార్డు గ్రహీత విశాలి ఆనంద్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి నాయకులు, నాయకత్వం అనేది కేవలం పదవి కాదు, బాధ్యతతో కూడిన సేవ అని అన్నారు. ప్రతి విద్యార్థిలో ఆత్మవిశ్వాసం,నిర్ణయ సామర్థం, జట్టుగా పనిచేసే నైపుణ్యం ఉండాలని సూచించారు. ఏ.జి.ఎం సురేష్ మాట్లాడుతూ వినూత్న విద్యా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సమగ్ర వికాసానికి శ్రీ చైతన్య పాఠశాల నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు బాలాజీ, శ్రీనివాస్,డీన్ త్రివేణి, ఇన్చార్జులు శ్రీహరి,వంశీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ తెదేపా కార్యక్రమం చేపట్టిన నారా భువనేశ్వరి

కుప్పం, జూలై 27 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కుప్పం పర్యటనలో భాగంగా రామకుప్పం మండలం అటవీ ప్రాంతమైన కావలి మడుగు గ్రామంలో ఇంటింటికీ తెదేపా కార్యక్రమంను లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామంలో ఉన్న పేదల నివాసాలకు స్వయంగా వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. ఓ వృద్ధురాలు నివశిస్తున్న పూరిపాకకు సైతం నారా భువనేశ్వరి నేరుగా వెళ్లి ఆమెతో మాట్లా డారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ము ద్రించిన బుక్‌లెట్‌ను అందించారు. అలాగే అదే గ్రామంలో రోప్స్ సంస్థ ద్వారా విద్యార్థులకు సైకిళ్లను నారా భువనేశ్వరి పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో కడ పి.డి. వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, సిఎం పిఎ శ్రీకాంత్,టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం పాల్గొన్నారు.

# పల్లాంలో "డోర్ టు డోర్" కార్యక్రమం ప్రారంభం..

ఏర్పేడు, జూలై 27 ప్రభాతవార్త



ఏర్పేడు మండలం పల్లాం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ "డోర్ టు డోర్" కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పేరం ధనంజయులు నాయుడు, శివశంకర్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి, గుడిమల్లం గుడి ఛైర్మన్ బత్తల గిరి నాయుడు, సూరి నాయుడు, మోహన్ నాయుడు, రాఘవేంద్ర, చంద్ర శేఖర్ నాయుడు, గాలి క్రిష్ణవేణి, రాజా, నాగేశ్వర్ రావు, సుధాకర్ రెడ్డి, కేశినేని సుబ్రమణ్యం, గుణా యాదవ్, రాచేటి సుబ్రమణ్యం, వెంకటయ్య, శీను, వై మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కురుబ కమిటీలోకి ఐదుగురికి చోటు

తిరుపతి హెల్త్, జూలై 27, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ కురుబ కురుమ కురువ కులం ఐక్యతను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా పార్టీలకు అతీతంగా విజయవా డలోని దుర్గాపురం విజయ నర్సింగ్ కళాశాల యందు రెండవ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగిందని, అందులో తిరుపతికి చెందిన కురుబ కులస్తులను రాష్ట్ర కమిటీ లోకి రిటైర్డ్ డి.ఎస్.పి నంజుండప్పను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా గుండ్లూరు శ్రీనివాసులును, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులుగా ఢిల్లీ ప్రసాద్,ప్రధాన కార్యదర్శిగా టి రవీంద్ర,కార్యదర్శిగా వై రవీంద్రాను ఎంపిక చేయడం జరిగిందని రిటైర్డ్ సిరికల్చర్ ఏడి వెంకటప్ప తెలియజేశారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతనంగా ఎన్నిక కాబడ్డ సభ్యులు మాట్లాడుతూ కుల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేస్తామని, గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సంఘాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కురుబ సంఘం ప్రచార కార్యదర్శి, గుంటూరు శ్రీనివాసులు,కే ఢిల్లీ ప్రసాద్, టి రవిచంద్ర, వై రవీంద్ర, ఆడిటర్ ఆనంద్, నాగరాజు, రెడ్డి శేఖర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 30న జాబ్ మేళా

శ్రీకాళహస్తి, జూలై 27 ప్రభాతవార్త

ఎస్వీఏ పురుషుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల శ్రీకాళహస్తిలో జూలై 30వ తేదీన జాబ్ మేళా జరుగుతుందని ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్.బి. వాణిశ్రీ కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, స్కిల్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ సెంటర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన జరిగే జాబ్ మేళాలో 12 కంపెనీలు పాల్గొంటున్నాయని, 861 ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.బి.వాణిశ్రీ తెలియజేశారు శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఆమె తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమో, డిగ్రీ, బి.టెక్ మరియు అర్హత కలిగిన అభ్యర్థులు ఎస్వీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 8.30 గంటలకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో డి ఎస్ డి ఓ లోకనాథం, కళాశాల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ గంగారాం తెలిపారు.

# కోకాకోలా పైప్‌లైన్లు వెంటనే తొలగించాలి

శ్రీకాళహస్తి, జూలై 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలంలోని ప్రభుత్వ పంట కాలవల్లో కోకాకోలా కంపెనీ అక్రమంగా వేసిన పైప్‌లైన్లను వెంటనే తొలగించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది. సిపిఐ నాయకత్వంలో స్థానిక జిల్లా కలెక్టర్ని కలిసి వినతిపత్రం అందజేసింది.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు రామానాయుడు మాట్లాడుతూ, కోకాకోలా ఫ్యాక్టరీ యాజమాన్యం అక్రమంగా కాలవల్లో పైప్‌లైన్లు వేయడం సరికాదన్నారు. దీని వల్ల మండలంలోని 11 గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మురళి మాట్లాడుతూ, కలెక్టర్ వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి జనాభాలకు గురవయ్య, కోడూరు కార్యదర్శి చెన్నయ్య, మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూముల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు : బాధితులు శివశంకర్ రెడ్డి, సావిత్రమ్మ

తిరుపతి హెల్త్, జూలై 27, ప్రభాతవార్త

భూములు ఇప్పిస్తామని నమ్మించి లక్ష రూపాయలు తీసుకొని సంవత్సరాలు గడిచినా భూములు ఇవ్వకపోవడంతో పాటు డబ్బులు కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు శివశంకర్ రెడ్డి, సావిత్రమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వాటి ఇరువురు మాట్లాడారు. మాట్లాడుతూ 2020 సంవత్సరంలో సర్వే నంబర్ 5501/ 11కు సంబంధించిన భూమిని ఇప్పిస్తామని సిద్ధరామయ్య9 లక్షలు తీసుకొన్నారని, భూమి ఇవ్వకపోగా డబ్బులు తిరిగి ఇవ్వలేదని, ఇస్తాను చేస్తాను అంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై పలుమార్లు పోలీసులను, సంబంధిత అధికారులను ఆశ్రయించినప్పటికీ తనకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు తమకు న్యాయంచేయాలని వారు కోరారు.